Andhrajyothy
Title :
Author :
Location :
Article Date : 02/13/2014

ఇంటర్ ప్రాక్టికల్స్ ప్రారంభం

తొలిరోజు 91,906 మంది విద్యార్థులు హాజరు

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు: ఇంటర్ బోర్డు

హైదరాబాద్, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు బుధవారం ప్రారంభమయ్యాయి. తొలిరోజు రాష్ట్ర వ్యాప్తం గా 1039 సెంటర్లలో 91,906 మంది విద్యా ర్థులకు పరీక్షలు నిర్వహించారు. మొత్తం నాలుగు దశల్లో మార్చి 4 వరకు పరీక్షలు జర గనున్నాయి. ప్రాక్టికల్స్ సజావుగా మొదల య్యాయని.. ఎలాంటి అవాంఛనీయ సంఘట నలు జరగలేదని ఇంటర్ బోర్డు సెక్రటరీ రాంశంకర్ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా స్థాయిల్లో పరీక్షల నిర్వహణను పర్యవేక్షిం చేందుకుగాను రెగ్యులర్ ఫ్లయింగ్ స్క్వాడ్లతో పాటు ప్రధాన కార్యాలయం నుంచి శ్రీకా కుళం, తూర్పుగోదావరి, గుంటూరు, కడప, కర్నూలు, ఆదిలాబాద్, కరీంనగర్, మెదక్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, హైదరాబాద్ జిల్లాలకు అబ్జర్వర్లను పంపినట్లు ఆయన పేర్కొన్నారు. రంగారెడ్డి, హైదరాబాద్‌లలోని కొన్ని సెంటర్లను తాను, ఇంటర్ విద్యా కమిష నర్ సందర్శించి పరీక్షల నిర్వహణను పరిశీలిం చామని తెలిపారు.

ప్రాక్టికల్ పరీక్షలకు సంబంధించిన నిబంధ నలు అతిక్రమించే ఎగ్జామినర్లు, డిపార్ట్‌మెం టల్ ఆఫీసర్లపై కఠిన చర్యలు తప్పవని నాయక్ హెచ్చరించారు. సెల్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్ ఉపకరణాలను పరీక్ష హాల్లోకి అనుమతించ కుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సీమాంధ్రలో గురువారం బంద్‌కు ఏపీఎస్ ఆర్టీసీ వోలు పిలుపునిచ్చినందున పరీక్షలు ఎలా నిర్వ హిస్తారన్న ప్రశ్నకు నాయక్ సమాధానమిస్తూ.. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఇంటర్ పరీక్షలకు సహకరిస్తామని ఇప్పటికే ఆ సంఘం ప్రకటించిందన్నారు. ఏ కారణం చేత నైనా పరీక్షలు నిర్వహించే పరిస్థితి లేకుంటే మరో దశలో ఆ పరీక్ష జరిపే వెసులుబాటు ఉందని ఆయన వివరణ ఇచ్చారు.

ఆర్వీఎం పీవోగా కిషన్‌రావు

ఎస్ఈఎంగా అంజయ్య

ఆంధ్రజ్యోతి, హైదరాబాద్ సిటీ : రాజీవ్ విద్యామిషన్(ఆర్వీఎం) ప్రాజెక్టు అధికారిగా ఎన్.కిష న్‌రావును నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. రంగారెడ్డి జిల్లా పీవోగా ఉన్న ఆయనను హైదరాబాద్‌కు బదిలీ చేశారు. ఏఎంఆర్‌పీ ప్రాజెక్టు భూసేకరణ అధికారిగా పనిచేస్తున్న ఎం.శేష రిరెడ్డిని కలెక్టరేట్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (సాధారణ భూసేకరణ)గా నియమించారు. స్పెషల్ ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్(ఎస్ఈఎం)గా పనిచేస్తున్న శ్రీవత్సను రంగారెడ్డి సైడ్ సీతమ్మధార బదిలీ చేశారు. అక్కడ పనిచేస్తున్న ఆర్.అంజయ్యను స్పెషల్ ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్‌గా నియమించారు. బల్లియాల్ భూసేకరణ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్‌గా పని చేస్తున్న ఎంటీ సూర్యకళను కేఎల్‌రావు సాగర్ వులిచింతల ప్రాజెక్టు(గుంటూరు) భూసేకరణ అధికారిగా బదిలీ చేశారు. యూఎల్‌సీలో డిప్యూటీ కలెక్టర్‌గా పనిచేస్తున్న జి.రమేష్‌ను శేరిలింగంపల్లి తహసీల్దార్‌గా నియమించారు. రాజేం ద్రనగర్‌లో పనిచేస్తున్న డిప్యూటీ కలెక్టర్/తహసీల్దార్ ముకుందరెడ్డితో పాటు శేరిలింగంపల్లి తహ సీల్దార్/డిప్యూటీ కలెక్టర్ రాజేశంను యూఎల్‌సీ డిప్యూటీ కలెక్టర్లుగా నియమించారు. సీసీఎల్‌ఏ సహాయకార్యదర్శిగా జే వసంతకుమారిని నియమించారు. కలెక్టరేట్‌లో కోసేరు రంగారావు కమిటీ డిప్యూటీ కలెక్టర్‌గా పనిచేస్తున్న గోపాల్‌రావును బాలానగర్ తహసీల్దార్‌గా బదిలీ చేశారు.

ప్రాక్టికల్స్ పరీక్ష కేంద్రాల్లో ఇంటర్‌బోర్డు కార్యదర్శి తనిఖీ

ఆంధ్రజ్యోతి, హైదరాబాద్ సిటీ : ఇంటర్ ప్రయోగ పరీక్షల కేంద్రాలను ఇంటర్‌బోర్డు కార్యద ర్శి రాంశంకర్‌నాయక్ తనిఖీ చేశారు. బుధవారం జిల్లాలోని 64 కేంద్రాల్లో ప్రయోగ పరీక్షలు ప్రారంభమయ్యాయి. రాంశంకర్‌నాయక్ 8 కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఉదయం మెహ దీపట్నంలోని ఎంఎస్, గౌతమ్, శ్రీచైతన్య, శ్రీగాయత్రి జూనియర్ కాలేజీల్లోని కేంద్రాలను, మధ్యాహ్నం ఎస్ఆర్‌నగర్‌లోని నారాయణ, ఎన్ఆర్వీ, శ్రీచైతన్య కాలేజీలకు చెందిన పరీక్ష కేంద్రాలను పరిశీలించారు. పరీక్షల నిర్వహణలో ఇబ్బందులేవైనా ఉన్నాయా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. 'ఇంతకు ముందు ఇంతకు ముందు ప్రాక్టికల్స్ వేశారా లేదా' అని విద్యా ర్థులను ఆరా తీశారు. పరీక్ష కేంద్రాల్లోని సౌకర్యాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట ఆర్‌ఐవో రమికుమార్, జిల్లా పరీక్షల కమిటీ సభ్యుడు సత్యానందం ఉన్నారు.

ఆ పుస్తకంపై నిషేధం తగదు : కంచ ఐలయ్య

ఆంధ్రజ్యోతి, హైదరాబాద్ సిటీ: యానిమల్‌రైట్ ఆఫ్ పీకాగో పరిశోధక రాలు వెండీ డోనిగర్ రాసిన 'ద హిందూస్- ఆన్ ఆల్టర్‌నేట్ హిస్టరీ' పుస్త కంపై సేధం విధించడాన్ని 'నేను హిందు వునెట్లయితి' రచయిత, ప్రొఫెసర్ కంచ ఐలయ్య ఒక ప్రకటనలో ఖండించారు. భారతీయ మార్కెట్‌లో పుస్త కాన్ని చిత్ర యించకుండా నిషేధం విధించేలా హిందుత్వ శక్తులు ఒత్తిడి చేశాయని ఆక్షే పించారు. ఈ నిషేధం తాలిబాన్ తరహా పోకడలకు నిదర్శనమని పేర్కొన్నారు. హిందుమ తంలోని పెడపోకడలపై పరి శోధనల అనంతరం ఈ పుస్తకం రాశారని గుర్తు చేశారు. పుస్తకంపై నిషేధాన్ని మేధావులు, ప్రజాస్వా మికవాదులు వ్యతిరేకించాలని కోరారు.

టీచర్ల 'సమ్మె'కు ఈఎల్ మంజూరు

హైదరాబాద్, ఫిబ్రవరి 12 (ఆంధ్ర జ్యోతి): ఫిబ్రవరి 28, 2012న ఒకరోజు దేశవ్యాప్త సమ్మెలో పాల్గొన్న ఉపాధ్యాయు లకు ఆర్జిత సెలవు (ఈఎల్) మంజూరు చేస్తూ ఆర్థికశా ఖ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వుల పట్ల రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ పె దరేషన్ (యూటీ ఎఫ్) అధ్యక్ష ప్రధాన కా ర్యదర్శులు ఎన రిరెడ్డి, ఐ.వెంకటేశ్వర రావు, ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఏపీటీఎఫ్) రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎ. సదాశివ రావు, జి.హృదయ రాజు హర్షం వ్యక్తం చేశారు. ఉత్తర్వుల విడుదలతో రెండు సంవత్సరాలుగా ఉన్న క్రమబద్ధీకరణ సమస్య తీరిందన్నారు.

క్యాంపస్ న్యూస్

నేటి నుంచి వెబ్‌సైట్‌లో ఏపీసెట్ మార్కులు

ఉస్మానియా యూనివర్సిటీ: ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలిజిబిలిటీ టెస్ట్ (ఏపీసెట్) మార్కుల వివ రాలు గురువారం నుంచి వెబ్‌సైట్‌లో అందుబాటులోకి రానున్నాయి. పరీక్ష రాసిన అభ్యర్థులు తమ మార్కుల వివరాలను www.apset.orgలో చూసుకోవచ్చని ఏపీసెట్ సభ్య కార్యదర్శి ప్రొఫెసర్ రాజేశ్వరెడ్డి చెప్పారు. పరీక్షలో మొత్తం 6267 మంది అర్హత సాధించారని తెలిపారు.

ఏఎంఎస్ కంప్యూటర్ కోర్సు ప్రవేశగడువు పొడిగింపు

ఆంధ్ర మహిళా సభ లిటరసీహౌజ్ అందిస్తున్న కంప్యూటర్ కోర్సులో చేరేందుకు గడువును ఈనెల 14 వరకు పొడిగించారు. 17నుంచి తరగతులు ప్రారంభమవుతాయి. పూర్తి వివరాలకు 040-27098406, 040-27096464 నంబర్లలో సంప్రదించవచ్చు.

20 నుంచి ఐపీఈలో వాతావరణ మార్పులపై సదస్సు

ఓయాలోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్(ఐపీఈ)లో ఈనెల 20 నుంచి రెండురో జులపాటు 'క్లైమేట్ చేంజ్ అండ్ సస్టేనబుల్ డెవెలప్‌మెంట్-గ్లోబల్ పర్‌స్పెక్టివ్స్' అంశంపై అంత ర్జాతీయ సదస్సు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ఓయూ బిజ్నాంజ్ కళాశాల, సెం ట్రల్ టీసర్స్ ఇనిస్టిట్యూట్ ఫర్ డ్రై ల్యాండ్ అగ్రికల్చర్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ సదస్సులో పాల్గొనదలచినవాళ్లు 9652960250, 9989297305 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్సూరెన్స్ స్టడీస్‌లో ఉచిత శిక్షణ

�ఫీర్‌పేట: నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామని ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్సూరెన్స్ స్టడీస్ డైరెక్టర్ ఎస్.ఫ్రెపాల్ రెడ్డి తెలిపారు. బ్యాంకింగ్ అండ్ ఆకౌంటింగ్, కంప్యూటర్ ఫండమెంటల్స్,టాలీ, జావా, 2డి ప్రీపాదక్షన్ యానిమేటర్, ఫ్రీడీ యానిమేషన్ ప్రొడ క్షన్, ఇన్సూరెన్స్, ట్రావెల్ అండ్ టూరిజం కోర్సుల్లో 45 నుంచి 90 రోజుల కాల వ్యవధి కలిగిన కోర్సులను ఉచితంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. పూర్తి వివరాలకు ఖీర్‌పేట శివబాగ్ కాల నీలోని రవీంద్రభారతి స్కూల్ ఎదురుగా ఉన్న ఇన్‌స్టిట్యూట్‌లోగాని, 040-64576243, 7396893648 ఫోన్ నంబర్లలోగాని సంప్రదించాలని సూచించారు.

14 నుంచి ఎంఎల్ఆర్ఐటీలో పరిశ్రమల స్థాపనపై సదస్సు

దుండిగల్: పరిశ్రమల స్థాపనకు సంబంధించిన అంశాలపై అవగాహన కల్పించేందుకు దుండిగల్ ఎంఎల్ఆర్ఐటీ కళాశాల వేదిక కానుంది. ఆ కాలేజీ ఎంబీఏ విభాగం ఆధ్వర్యంలో 14,15వ తేదీల్లో నిర్వహించే ఎంటర్‌ప్రినూర్ షిప్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంలో జాతీయ స్థాయి నిపుణులతో చిన్న, మధ్య తరహా పరిశ్రమల స్థాపనపై అవగాహన సదస్సు నిర్వహించనున్నారు. దీనిలో పాల్గొనదలచిన వాళ్లు 9493693216, 9963427487, 9491933669, 8686849390, 9492740546, 8008492974 నంబర్లలో సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలని ఎంబీఏ విభాగం హెచ్‌వోడీ తెలిపారు.

2500 పండిట్.. 2500 పీఈటీ పోస్టుల
అప్‌గ్రెడేషన్‌కు సీఎం ఆమోదం: పీఆర్‌టీయూ

హైదరాబాద్, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): 2500 పండిట్ పోస్టులను స్కూల్ అసిస్టెంట్ తెలుగు, హిందీ పోస్టులుగా.. 2500 పీఈటీ పోస్టులను స్కూల్ అసిస్టెంట్ వ్యాయామ విద్య పోస్టులుగా అప్‌గ్రెడేషన్ చేసేందుకు ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారని పీఆ ర్టీయూ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వి.వెంకటరెడ్డి, పి.సరోత్తంరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. తమతో పాటు ఎమ్మెల్సీలు జి.శ్రీనివాసులునాయుడు, కె.జనార్దన్ రెడ్డి, వి.వెల్లయ్య, పూల రవీం దర్, కె.వి.వి.సత్యనారాయణరాజు, మాజీ ఎమ్మెల్సీ బి.మోహన్‌రెడ్డి బుధవారం అసెంబ్లీ ఆవర ణలో సీఎంను కలిసి 'అప్‌గ్రేడ్' చేయాలని కోరగా ఆయన వెంటనే స్పందించి.. ఆర్థిక, విద్యాశాఖ మంత్రులతో మాట్లాడి సదరు ఫైలును తనకు పంపాలని సూచించారని వారు వేర్కొన్నారు. ఈ ఉత్తర్వులు గురువారం విడుదలవుతాయని వారు తెలిపారు. పండిట్, పీఈటీ పోస్టులను అప్‌గ్రేడ్ చేసేందుకు ఉత్తర్వులు వెలువడనుండడం పట్ల 'ఏపీటీఎఫ్' రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎ.సదాశివరావు, జి.హృదయరాజు హర్షం వ్యక్తం చేశారు.

గచ్చిబౌలి: నిరుద్యోగ యువతకు, ఉద్యోగులకు నైపుణ్యాన్ని పెంచే శిక్షణ ఇచ్చేం దుకు టెలికాం సెక్టార్ స్కిల్ కౌన్సిల్(టీఎస్ఎస్సీ), ఇంజినీరింగ్ స్టాఫ్ కళాశాల ఆఫ్ ఇండియా (ఈఎస్ఈ) ఒప్పందం కుదుర్చుకున్నాయి. టీఎస్ఎస్సీ సీఈవో లెఫ్టినెంట్ జనరల్ రిటైర్డ్ ఎస్పీ కోచార్, ఈఎస్ఈ డైరెక్టర్ చంద్రశేఖర్,ఎంప్లాయి మెంట్ అండ్ ట్రైనింగ్ అడిషనల్ డైరెక్టర్ ధర్మరాజ్, టాటాటెల సర్వీస్ సీఈవో రామకృష్ణ, పోస్ట్‌డ్ ట్యాగ్నాలజ మేనేజింగ్ పార్టనర్ వివేక్‌రెడ్డి పాల్గొన్నారు.

గచ్చిబౌలి: సాంకేతిక ఎన్నికల్లో ఓట్ల లెక్కింపు జరిపే గచ్చిబౌలిలోని జేఎంసీ బాలయోగి ఇండోర్ స్టేడియంలో మంతలును రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శ్రీధర్ పరిశీలించారు. స్టేడియంలోని గదులు, సౌకర్యాలు , చేయాల్సిన ఏర్పాట్లపై జీహెచ్‌ఎంసీ డిప్యూటీ కమిషనర్ సురేష్‌రావు, మనోహర్, ఆర్డీఓ వెంకటేశ్వరావులతో కలిసి పరించారు.ఇండోర్ స్టేడియంలోని స్థలం ఎన్ని నియోజకవర్గాల లెక్కింపుకు సరిపోతుందో అంచనా వేశారు.

కూకట్‌పల్లి: కేపీహెచ్‌బికాలనీలోని ప్రగతి డిగ్రీకళాశాల 'సేర్‌వెల్ డే' వేడు కలను బుధవారం ఘనంగా నిర్వహించారు. కూకట్‌పల్లిలోని నైనాగార్డెన్స్‌లో నిర్వహించిన ఈ వేడుకల్లో విద్యార్థులు ఆటపాటలతో ఆదరగొట్టారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి సీవ చంద్రకాంత్, ఆంధ్రా ఎసిసీసీ బెటాలియన్ సుబేదార్‌శ్యామ్‌సింగ్, నరేందర్‌సింగ్ , ప్రగతి కళాశాల డైరెక్టర్ రవీందర్‌రావు, ప్రిన్సిపాల్ శ్రీధర్‌రావు తదితరులు పాల్గొన్నారు.